## మహాశివోత్సవం విజయవంతం చేసిన అందరికి వందనాలు ఏ. పి. ఐ. ఐ. సి.డైరెక్టర్ చల్లా లక్ష్మి ప్రసాద్



అనంతపురం, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
అనంతపురం మహా శివోత్సవం కార్యక్రమం విజయవంతం చేసిన జిల్లా యంత్రాగానికి,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,వాలంటీర్ లకు మరియు అనంతపురం మరియు అనంతపురం చుట్టూ ప్రక్కల గ్రామా ప్రజలకు భక్తులకు ఇలా ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా మా యొక్క కృతజ్ఞతలు అని తెలియజేసిన ఈ బృహత్తర కార్యక్రమ నిర్వాహకులు ఏ. పి. ఐ. ఐ. సిడైరెక్టర్. చల్లా లక్ష్మి ప్రసాద్ గారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున మహాశివోత్సవం నిర్వహించడం మా పూర్వ జన్మ సుకృతం అని ఈ కార్యక్రమం లో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి మా యొక్క వినమ్ర పూర్వక ధన్యవాదములు,కృతజ్ఞతలను స్థానిక ఆర్ డబి అతిథి భవనం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలియజేసారు,ఈ సమావేశం లో వీరితో పాటు కురుబ నారాయణ స్వామి,గోనుగుంట్ల భూషణం,రెడ్డి పల్లి నాయుడు లు పాల్గొన్నారు.

## నలుగురు సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు



అనంతపురము, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలోని గౌరవ చైర్ పర్సన్ గారి ఛాంబర్ నందు, జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద పనిచేస్తున్న నలుగురు సీనియర్ అసిస్టెంట్ లకు పరిపాలనాధికారులుగా పదోన్నతులు కల్పిస్తూ, శ్రీ పి.రాజశేఖర్ - యం.పి.పి తనకల్, శ్రీ బి. మహేష్ - యం.పి.పి గోరంట్ల, శ్రీ వై.కె.నరేంద్ర రెడ్డి - యం.పి.పి గండ్లపెంట మరియు శ్రీమతి సి. పద్మ ప్రియ - యం.పి.పి రొద్దం కి నియమిస్తూ పదోన్నతుల, స్థల నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ పదోన్నతి పొందిన ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంది, మంచి సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.శివ శంకర్ గారు, ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ జి.వెంకట సుబ్బయ్య గారు మరియు ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు






## ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ సహాయం -- సేవా భావంతో నిలిచిన మంత్రి సత్య కుమార్ యాదవ్



శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 17(అనంత ప్రభ )
మంగళవారం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం మరో కార్యక్రమానికి హాజరయ్యేందుకు మంగళగిరి వైపు వెళ్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించి మానవతా దృక్పథంతో తక్షణమే స్పందించారు. సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురు ఢీకొనడంతో ఒక యువతి మరియు ఒక మధ్యవయస్కుడు తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన వెంటనే మంత్రి తన వాహనాన్ని ఆపించి ఘటనాస్థలానికి చేరుకొని, క్షతగాత్రులను స్వయంగా పరామర్శించారు. గాయపడిన వారికి ప్రాథమిక సహాయం అందించి, వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి వారిని ఎయిమ్స్ మంగళగిరికి తరలించేలా చర్యలు చేపట్టారు. అనంతరం ఎయిమ్స్ ఆసుపత్రి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ప్రత్యేకంగా సూచించారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు సమయోచితంగా స్పందించిన మంత్రి చర్యలు ఆయన మానవతా దృక్పథానికి నిదర్శనంగా నిలిచాయి. ప్రజల ప్రాణ భద్రతే ముఖ్యమనే భావనను ఆయన మరోసారి ఆచరణలో చూపించారు. ఈ ఘటన ద్వారా అత్యవసర సమయంలో స్పందించే నాయకత్వం ఎంత ముఖ్యమో స్పష్టమైంది. బాధితుల ప్రాణాలు కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకున్న మంత్రి గారి సేవాభావం ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచింది.

## వంగలపూడి అనితను కలిసిన కర్నూలు వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకులకు ఆర్థిక--రాజకీయ సహకారం అందించాలని వినతి



ఆదోని, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
కర్నూలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితను కర్నూలు జిల్లా వాల్మీకి యువసేన ప్రధాన కార్యదర్శులు దొడ్డి రంగస్వామి, హనుమేష్ మంగళవారంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాల్మీకి సమాజానికి సంబంధించిన పలు సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు.
రాజకీయ స్వార్థాల కోసం వాల్మీకి యువతను ఉపయోగించుకొని వివిధ కేసుల్లో ఇరికించడంతో అనేక కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రికి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో వాల్మీకులపై అన్యాయంగా, అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు.
అదేవిధంగా రాయలసీమ ప్రాంతంలో వాల్మీకులకు కులవృత్తి ఆధారిత స్థిరమైన ఉపాధి అవకాశాలు లేవని, వారికి ఆర్థికంగా మరియు రాజకీయంగా ప్రోత్సాహం కల్పించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాల్మీకి సమాజ అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కూడా కోరినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వాల్మీకి కుల సంఘానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దళితులపై హత్యలు వెంటనే ఆపాలి లేకపోతే కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం




ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
కర్నూలు జిల్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ, రాష్ట్రంలో చట్టం-వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు గడిచినా దళితులు, గిరిజనులపై హత్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రాయలసీమలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో నానాతహళ్లి గుండమ్మ, చిప్పగిరి లక్ష్మీనారాయణ, షరీఫ్‌నగర్ సంజన్న, బొందిమడుగుల టీ.ఎం. రమేష్‌లను ఆధిపత్య కులాలు కిరాతకంగా హత్య చేశాయని తెలిపారు.
దళితులు, గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారికే రక్షణ కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఇద్దరు ఎస్పీలను నియమించి అదనపు బలగాలతో భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, నిందితులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసి, అవసరమైతే కోర్టులను ఆశ్రయిస్తామని తెలిపారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోం మంత్రి వంగలపూడి అనిత కర్నూలులో జరిగిన ఘటనలపై బాధితులకు భరోసా కల్పించాలని కోరారు. టీ.ఎం. రమేష్ కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించి, ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన. ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్. డాక్టర్. కే. వి. యన్. యల్. అనిల్ కుమార్.



అనంతపురము, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈరోజు జరిగిన ఆల్బెండా జోల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ కార్యక్రమ ము ను వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్ జిల్లాలో పలుచోట్ల పర్యటించి పర్యవేక్షించారు. స్థానిక రుద్రంపేట మరియు తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వివిధ పాఠశాలల్లో జరిగిన ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా చేతులు శుభ్రత పాటించాలని తెలియజేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్లను నమిలి మింగాలని, అలాగే నూరు శాతం విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస రెడ్డి,డాక్టర్.మనోజ్ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఆదోని జిల్లా కోసం దూకుడు పోరాటం అవసరం ఎమ్మెల్యే పార్థసారథికి జిల్లా సమితి హెచ్చరిక



ఆదోని, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
ఆదోని జిల్లా కోసం డిమాండ్ చేయకుండా కేవలం సలహా మాదిరిగా ఈరోజు అసెంబ్లీలో మాట్లాడటం ఫలితాలనివ్వదని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి ఆదోని జిల్లా సమితి తరఫున తెలియజేశారు. ఆదోని జిల్లా డిమాండ్‌తో ఐదు నియోజకవర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పాటించడం, గత 94 రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షలు, ధర్నాలు, ర్యాలీలు, ప్రజా సంఘాల జేఏసీ పోరాటాల గురించి ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించి ఉంటే ఫలితం ఉండేదని పేర్కొన్నారు.
ఉద్యమాలకు స్పందించని ప్రభుత్వం ఆదోని జిల్లా ఇస్తే బాగుంటుందని కేవలం సలహా ఇస్తే స్పందిస్తుందనుకోవటం అమాయకత్వమని విమర్శించారు. అయితే "గుడ్డికంటే మెల్ల మేలు" అనే సామెత ప్రకారం ఎమ్మెల్యే పార్థసారథి ఆదోని జిల్లా అంశాన్ని ప్రస్తావించడం స్వాగతించదగ్గ విషయమని తెలిపారు. రాబోయే రోజుల్లో ఆదోని ప్రాంత నాయకులు మరింత దూకుడుగా జిల్లా కోసం పోరాడాలని, లేదంటే ప్రజల తిరస్కారానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.






## జీవో 117 రద్దుతో ప్రభుత్వ పాఠశాలలకు పునర్జీవం వన్ క్లాస్--వన్ టీచర్ 33%కు పెంపు, మౌలిక సదుపాయాలకు రూ.1000 కోట్లు



ఆదోని, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 117 కారణంగా పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ జీవోను రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలకు మళ్లీ ఊపిరి పోశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బెస్త రామాంజనేయులు పేర్కొన్నారు.
శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ, గతంలో "నాడు--నేడు" కార్యక్రమం చేపట్టినా 233 పాఠశాలలు మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో "వన్ క్లాస్ -- వన్ టీచర్" విధానం కీలకమని, గతంలో కేవలం 3 శాతం పాఠశాలల్లో మాత్రమే అమల్లో ఉండగా ప్రస్తుతం దాన్ని 33 శాతానికి పెంచామని చెప్పారు. దీని వల్ల విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడంతో పాటు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని వివరించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రధానంగా లీక్‌ప్రూఫ్ భవనాలు, పెయింటింగ్, బెంచీలు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి ఐదు అంశాలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పాఠశాలలకు స్టార్ రేటింగ్ విధానం ప్రవేశపెట్టామని, ప్రస్తుతం 40 శాతం పాఠశాలలు 1,2 స్టార్ స్థాయిలో ఉన్నాయని చెప్పారు. అన్ని పాఠశాలలను 3,4 స్టార్ స్థాయికి తీసుకువచ్చి, భవిష్యత్తులో 5 స్టార్ రేటింగ్ సాధించడమే లక్ష్యమన్నారు.
ఎస్ఎంసీ ఖాతాల్లో ఉన్న రూ.200 కోట్లతో పాటు బడ్జెట్‌లో కేటాయించిన రూ.800 కోట్లు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కోసం మొత్తం రూ.1000 కోట్లు ఖర్చు చేసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. అవసరమైన చోట తరగతి గదుల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అమలయ్యాయని విమర్శించారు. "నాడు--నేడు" పేరుతో అనేక అక్రమాలు జరిగాయని, వాటి కారణంగా ఇప్పటికీ అనేక చోట్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కొత్త విద్యా విధానానికి శ్రీకారం చుట్టి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని పేర్కొన్నారు.
"మనబడి -- మన భవిష్యత్" కార్యక్రమం ద్వారా పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని చెప్పారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయని తెలిపారు.
2019 ఎన్నికల ముందు తిత్లీ తుపాను వల్ల దెబ్బతిన్న పాఠశాలల పనులను అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వేగంగా పూర్తి చేసినప్పటికీ, ఆ పనులకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు. గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకొని, అసంపూర్తిగా ఉన్న భవనాలు వెంటనే పూర్తి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు

## దొడ్డనకేరి గ్రామంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా



ఆదోని, ఫిబ్రవరి 17 (అనంత ప్రభ )
దొడ్డనకేరి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని గ్రామస్థులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. తాతల కాలం నుంచి ప్రతిష్ఠించబడిన మహా శివలింగాన్ని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి కానుకలు, ముడుపులు సమర్పించారు. తెల్లవారుజాము నుంచి ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగింది.
గ్రామంలోని ఆడపడుచులు, యువకులు, పెద్దలు అందరూ కలిసికట్టుగా పాల్గొని పండుగను ఆధ్యాత్మిక వాతావరణంలో జరిపారు. భక్తిగీతాలు, హరినామస్మరణతో గ్రామం మొత్తం శివమయంగా మారింది. మహాశివరాత్రి అనంతరం ఉదయం ఉత్సవ తేరు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తేరు లాగేందుకు అవసరమైన ఏర్పాట్లను గ్రామ పెద్దలు, మండల నాయకులు మరియు గ్రామస్తులు సమిష్టిగా చేశారు.
గ్రామ సుఖశాంతులు, పంటల అభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
అలాగే టిడిపి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు మరియు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు, సిద్ధార్థ, భూపాల్ చౌదరి, మారుతి నాయుడు సహా పలువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు శివప్ప, ప్రసాద్ నాగరాజ్, ఉప సర్పంచ్ ,చైర్మన్ ఈరన్న, అన్వేష్ యాదవ్, వెంకటేష్, చిన్న, మురళీమోహన్, అశోక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.